# రెంటచింతల అనంత రామ కృష్ణ శాస్త్రి
# (అనంత శ్రీ)

## కవితా సంకలనము



**RARK Sastry**

రెంటచింతల అనంత రామ కృష్ణ శాస్త్రి

# (అనంత శ్రీ)

# కవితా సంకలనము

మా తండ్రి
శ్రీ ఆర్. సి. కామయ్య గారికి

మా తల్లి
శ్రీమతి లక్ష్మీదేవమ్మకు

మీరు మా నుండి దూరమైనా
మిము మరువలేక
మీ దివ్య స్మృతులకు
ఈ కృతి
అంకితమిస్తూ
అంజలి ఘటిస్తున్నాను.

"కృష్ణ"

# విప్లవం అంటే...

విప్లవం అంటే అర్థం

కాదు కత్తులతో యుద్ధం

చేయుట కాదు–

మారణ హోమం

సమాజాన్ని మార్చే – మానసిక

పరిణామం

సర్వ శక్తులు నిండిన – ఏకీభావ

నిర్మాణం–

# నా కోరికా...

అవక తవక తోకా
అందుకే వ్రాస్తున్నా –
గీతికా
భావానికి – ప్రతీకా
కవికీ – కర్పూర కళిక
కావ్యానికి ఇది పీఠిక
నా పేరు – కోరికా
అందరికి – చేరికా
అనుకుంటే – నీ దాన్ని
కాదన్నా – వెంటాడేదాన్ని
అదే – నా – కోరికా
అలరిస్తే – అందాన్ని
ఆపైన – బంధాన్ని
కోరికా కాదు – కలవరింతా
మెరుపులా మనసులో – మెదిలింది
చెలికాని కను సైగలా
హరివిల్లు విరిసింది – మదిలోన
నిల్చింది
వాసంతి – చేమంతి ఏమందీ
నీ వలపు తేటి ఏమంది

అరుణోదయ హృదయాంగణమందు
ఎదలో ప్రతి కదలికలో –
మెదిలే చానా
నన్నెందుకూ నీడలా వెంటాడేవు
జాణా
నీలో మెదిలే భావరేఖపై
అనురాగ తేటిపై
విశ్వంభర మూర్తిగా జేయాలనీ
ప్రభంజన మూర్తిపై
ప్రభా కిరణ సుధాకరుడపై
ప్రచండ మూర్తిపై – విప్లవ మూర్తిగా
నిలవాలనీ
పాంచజన్యం పూరించి
సోషలిజం బావుటాను ఎగురవేయాలని
వస్తున్నా...

ఆఆ

# సంకేతం

ఎంగిలి మెతుకులకై
        ఎగబడే కుక్కలు
పగటి వేషం వేసి
పచ్చి నెత్తురు త్రాగే రాబందులు
చీకటి రాత్రులు రాకున్నా
మలిగే జీవిత కాంతులు
కొడగట్టిన బ్రతుకులకు
అంటిన ఆశా మలిన దొంతరలు
నగ్నంగా నిల్చిన నాతులు
కాంతి రేఖల వెన్క
విషనాగుల కేరింతలు
బ్రతుక లేక బ్రతుకుతున్న
        జవ్వనీ
భ్రమరాలని మురిపించే
        భ్రామరీ
నీ హృదయంలో నిండిన వేదన
వేదానికి – వాదానికి ఓంకారం
అది తరతరాలకి సంకేతం

కాలం ఏమంటున్నది?

కొడగట్టిపోతోంది – దీపం
రెపరెప లాడిపోతోంది – పాపం
చీకటి గదుల్లో చిక్కిన దేహం
చిరిగిపోయిన జీవిత సౌభాగ్యం
మంచపు కుక్కిపై మూల్గుతున్నది
మానవతా
నరరూప రాక్షసిలా వుంది సభ్యతా
వసంతాలు విరిసి
సంతోషాలు కురిసి
రాగ సుధారస జీవన
సౌభాగ్యానికి పునాది
సోషలిజాన్కి సమాధి
గుండెలో రక్తం కుతకుత లాడితే
ఊపిరి నిండిన గుండెలో క్రోధం
నిండితే
కాలం ఏమంటుంది?
పెత్తందార్లను పోటీదార్లను
క్షమించనంటుంది
సామాన్యుడే లేడంటుంది
సమస్తమూ మానవాళి దౌతుంది.

# రియలిస్టు

ఆకాశంలో మెరుస్తున్న
          చుక్కలవైపు
ఆశగా చూస్తున్నది
          ఓ మనసు
మదిలో – మెదులుతున్న
          భావాలు
దివిలో నిండిన చీకటి తెరలు
నిరాశా – నిశ్పృహ వలయాలు
తన సంస్కారానికి–
          సమాధానాలు
ఆకలి బాధకు అలమటిస్తూ
ఏడ్వలేక – నవ్వుతున్నాడు
ఎవరో? దారిని పోతూ
పోకిరి పెధవన్నారు–
పిచ్చి వాడన్నారు
ఇంకా ఏమో? ఏమో?
ఎన్నో మెరిట్లు వున్న గ్రడ్యుయేటు
నిరుద్యోగిగా పొందిన సర్టిఫికెట్టు
సమాజం – చిన్న చూపు చూపినా
చక్కని గుణపాఠం నేర్చుకున్న ఆర్టిష్టు

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Ananta+Sri+Kavita+Sankalanam](http://kinige.com/book/Ananta+Sri+Kavita+Sankalanam)**

* * *